శివారు మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

దుండిగల్,నవంబర్ 3 : శివారు మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 19వ వార్డు, సింహపురి కాలనీలో సుమారు రూ.1కోటి రూపాయల సీఎస్ఆర్ నిధులతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఆదివారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేండ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని,రానున్న రోజుల్లోనూ శివారు మున్సిపాలిటీలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ,నేతలు బెంబడి బుచ్చిరెడ్డి,మురళీ యాదవ్,సింహపురి కాలనీ వాసులు దేవేందర్ రెడ్డి,దశరథ్‌రెడ్డి,సందీప్‌రెడ్డి,మణివర్ధన్,రవీంద్ర,సందీప్ రావు,శ్రీనివాసరావు,సత్యనారాయణరెడ్డి,రాము తదితరులు పాల్గొన్నారు.


భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్,కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ తదితరులు

డాలర్ మెడోస్ అప్రోచ్ రోడ్డు సమస్యను పరిష్కరిస్తా

–బౌరంపేట్ డాలర్ విడోస్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆకస్మిక పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా డాలర్ మెడోస్ కాలనీలో అప్రోచ్ రోడ్డు సమస్యను హౌసింగ్ బోర్డ్ అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి,డాలర్ మెడోస్ కాలనీ అధ్యక్షులు నర్సారెడ్డి,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి,కాలనీ వాసులు దినకర్,వంశీ,కృష్ణ,నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి
ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజలకు అవరసమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు,సంక్షేమసంఘాల సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నేతలు శంభీపూర్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు.

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు సమస్యలు వివరిస్తున్న స్థానికులు

సమస్యలను పరిష్కరించండి: కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో పలు సమస్యలపై చర్చించి, మరింత అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.
– కుత్బుల్లాపూర్, నవంబర్ 3

ఆలయ నిర్మాణానికి రూ.5లక్షల విరాళం


ఆలయ కమిటీ సభ్యులకు విరాళం చెక్కును అందజేస్తున్న కోనేరు శ్రీనివాస్

దుండిగల్, నవంబర్ 3 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి,మధురానగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అష్టలక్ష్మి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా అష్టలక్ష్మి విగ్రహాల నిమిత్తం కోనేరు శ్రీనివాస్ అనే భక్తుడు రూ.5లక్షలు ఆదివారం విరాళంగా అందజేశారు.ఇందుకు సంబంధించిన చెక్కును ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణంలో దాతలు ముందుకు వస్తున్నందుకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జి.విష్ణు వర్ధన్‌రావు, సీహెచ్.లింగయ్య, హేమంత్, రాంబాబు,మద్దయ్య,రామలక్ష్మారెడ్డి, హన్మంత్‌రావు,బసవరాజు,ఎస్.శ్రీనివాస్, శంకర్,శ్రీనివాస్,నాగేశ్వరరావు, మురళి, సుధాకర్,అర్చకులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

మియాపూర్ , నవంబర్ 3 : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ శేషాద్రి బ్లాక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంపై ప్రతి ఒక్క రూ శ్రద్ధ వహించాలని సూచించారు. దైనందిన జీవితంలో వ్యాయామాన్ని ఓ భాగంగా మార్చుకోవాలని , నిర్లక్ష్యం చేయవద్దని కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట సదర్‌ను విజయవంతం చేయండి

ఈటల రాజేందర్‌ను ఆహ్వానిస్తున్న సదర్ ప్రతినిధులు

జగద్గిరిగుట్ట, నవంబర్ 3 : అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలో జరిగే సదర్‌ను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈమేరకు ఆదివారం ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమ వివరాలతో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈనెల 10న లాస్ట్ బస్టాప్‌లో ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్‌యాదవ్, సమ్మయ్యయాదవ్, సత్యనారాయణ, జగదీష్, రాజు, ఆంజనేయులు, శ్రీకాంత్, రవి, కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

మలయాళీ విశ్వకర్మ వెల్ఫేర్ సొసైటీకి స్థలం కేటాయించాలి

బాలానగర్, నవంబర్ 3 : బాలానగర్, ఫతేనగర్ డివిజన్లకు చెందిన మలయాళీ విశ్వకర్మ వెల్ఫేర్ సొసైటీకి స్థలం కేటాయించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కమిటీ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏజేఐ మాధవన్, రాజేశ్, అనిశ్, అరుణ్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు సకాలంలో పూర్తి చేయాలి

బాలానగర్ డివిజన్ రాజుకాలనీ రోడ్డులో జరుగుతున్న సీసీరోడ్డు పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాజు కాలనీలో సీసీరోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీరోడ్డు పనులను నాణ్యతతో పూర్తి చేయడంతో పాటు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.
– బాలానగర్, నవంబర్ 3

అంధకారంలో బస్తీలు

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 3 : అధికారుల నిర్లక్ష్యంతో బస్తీలు, కాలనీలు అంధకారంలో మగ్గుతున్నాయని అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అప్పా రెడ్డి ముఖేశ్ అన్నారు. వీధిదీపాలు వెలుగక ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరమ్మతులు చేయాలని అధికారులకు పలుమార్లు వివరించినా స్పందించడం లేదని వాపోయారు. అధికారులు వెంటనే మరమ్మత్తులు చేయించాలని ముఖేశ్ కోరారు.

లబ్ధిదారుల పేరిట విద్యుత్ బిల్లులు ఇవ్వండి

బాలానగర్, నవంబర్ 3 : బాలానగర్ చిత్తారమ్మ డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల పేరిట కరెంట్ బిల్లులు వచ్చేలా మార్పులు చేయాలని కోరుతూ బాలానగర్ విద్యుత్ అసిస్టెంట్ డివిజన్ ఇంజినీర్‌కు లబ్ధిదారులు వినతి పత్రం అందజేశారు. ఆదివారం బాలానగర్‌లోని ఏడీఈ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిత్తారమ్మ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దర్శనం శాకయ్య మాట్లాడుతూ బాలానగర్ చిత్తారమ్మ బస్తీలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించి 5 సంవత్సరాలు పూర్తవుతున్నా వారి పేరిట కరెంట్ బిల్లులు జీహెచ్ఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పేరిట బిల్లులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే విద్యుత్ శాఖా అధికారులు లబ్ధిదారుల పేరిట దృష్టి సారించి కరెంట్ బిల్లులు వారి పేరున మార్పులు చేయాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న చిత్తారమ్మ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శాకయ్య


గ్యాల్వీ వేడుకలలో.. ఎమ్మెల్యే మాధవరం
హైదర్‌నగర్‌లో మైనార్టీల ఆధ్వర్యంలో దర్గా వద్ద ఆదివారం నిర్వహించిన గ్యాల్వీలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా ప్రజలంతా సోదర భావంతో ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తన రాజకీయ ప్రస్థానం హైదర్‌నగర్ నుంచే ప్రారంభమైందని ప్రజాప్రతినిధిగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, గౌసుద్దీన్, గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, కలీం, శ్రీనివాస్, శ్రీకాంత్, నర్సింగరావు పాల్గొన్నారు. – మియాపూర్

పేదలకు అండగా నిరంతర సేవలు

లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్ , నవంబరు 3 : సీఎం సహాయనిధి తన సేవల ద్వారా పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. పేదరికానికి తోడు అనారోగ్యాల బారిన పడుతున్న వారికి కొండంత భరోసాను కల్పిస్తున్నదన్నారు. వివేకానందనగరర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్‌కు చెందిన పాపారావుకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా రూ. 45 వేల ఆర్థిక సాయం చెక్కును కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్‌తో కలిసి పీఏసీ చైర్మన్ గాంధీ ఆదివారం తన నివాసంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయినేని చంద్రకాంత్‌రావు, కాశీనాథ్‌యాదవ్, ఇబ్రహీం పాల్గొన్నారు.

శివనగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

జగద్గిరిగుట్ట డివిజన్ శివనగర్–ఎ లో మౌలిక వసతులు మెరుగు పరచాలని కాలనీవాసులు కోరారు. ఈమేరకు ఆదివారం మాజీ ఎమ్మెల్యే కూనశ్రీశైలంగౌడ్‌ను గాజులరామారం చిత్తారమ్మ ఆలయం వద్ద కలిసి సమస్యలు వివరించారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్డు మరమ్మతు చేయడంతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ పెద్దలు, అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. రత్నేశ్వరరావు, సాంబశివరావు, రామకృష్ణ, సంతోష్‌రెడ్డి, మున్నా, బాలాజీ, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. – జగద్గిరిగుట్ట, నవంబర్ 3

ముగిసిన సదర్ ఉత్సవాలు

హిమాయత్‌నగర్, నవంబర్ 3 : దీపావళి పర్వదినం సందర్భంగా యాదవులు ఆనందోత్సవాల మధ్య జరుపుకునే సదర్ ఉత్సవాలు నారాయణగూడ వైఎంసీఏ చౌరస్తాలో కన్నుల పండువగా జరిగాయి. శనివారం రాత్రి ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఆదివారం ఉదయం వరకు కొనసాగాయి. పాడి పశువులతో పాల వ్యాపారం చేసుకునే యాదవులు వారి దున్న పోతులతో ఊరేగింపు నిర్వహించి ఈ వేడుకలను జరుపుకున్నారు. ఉత్సవాలను వీక్షించేందుకు నగరం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో నారాయణగూడ, హిమాయత్ నగర్, వైఎంసీఏ, బర్కత్‌పుర ప్రాంతాలన్నీ కిటకిటలాడాయి. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి సదర్ ప్రశాంతంగా ముగిసేం దుకు చర్యలు తీసుకున్నారు. ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ జె.నర్స య్య, సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్, నారాయణగూడ పీఎస్ ఇన్‌స్పెక్టర్ యు.చంద్రశేఖర్, డీఐ నాగార్జున, ఎస్సైలు షఫీ, వెంకటేశ్, పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జె.బాబుయాదవ్, కృష్ణ యాదవ్, కమల్, రాఘవేందర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్ , నవంబర్ 3 : 11 కేవీ పీజేఆర్‌నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం పీజేఆర్‌నగర్, జన్మభూమి కాలనీ, శివమ్మ కాలనీ, సుభాష్‌చంద్రబోస్ నగర్, మహావీర్ కాలనీల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు భాగ్యనగర్ సెక్షన్ విద్యుత్ శాఖ అధికారులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

ప్రధాని నరేంద్రమోదీ పాలనకు ఆకర్షితులై బీజేపీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా స్వీకరిస్తున్నారని ఆ పార్టీ నేత సందీప్‌నాయక్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో సభ్యత్వ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి బీజేపీ సభ్యత్వ నమోదు చేయించారు.కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శ్రీకర్‌రావు, గోపాల్ సింగ్,జలంధర్,వెంకట్ రామ్‌రెడ్డి,మల్లేష్,సుదర్శన్,నార్ల పూరం శ్రీనివాస్, రంజిత్, తేజ, కిరణ్,వర్మ,ఉదయ్ రాజు,శ్రీనివాస్,భగవాన్ పాల్గొన్నారు.
– అల్లాపూర్,నవంబర్3

రెండవ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

హిమాయత్‌నగర్, నవంబర్ 3 : రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విభాగంలోని ఎన్‌హెచ్ఎం స్కీం కింద పనిచేసే రెండవ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, రెండవ ఏఎన్ఎం సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తోట రామాంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్యామల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

17న శంషాబాద్‌లోని ఎలైట్ హోటల్‌లో ప్రథమ మహాసభ
ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా, శంషాబాద్‌లోని ఎలైట్ హోటల్‌లో జరిగే సంఘం ప్రథమ మహాసభలకు రెండవ ఏఎన్ఎంలు అధిక సంఖ్యల్లో తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను హిమాయత్ నగర్ లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో వారు ఆవిష్కరించారు.

ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలి

మాదాపూర్ ఆదిత్యానగర్‌లోని సెయింట్ ఇసాక్ అడ్వెంట్ హైస్కూల్‌లో సెయింట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ విచ్చేసి పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఇందులో భాగంగా రక్త పరీక్షలు, జనరల్, దంత వైద్యం, బీపి, షుగర్, గైనకాలజీ ఆర్థో, ఈసీజీ, ఈఎన్టీ వంటి పరీక్షలు చేశారు. అనంతరం కాలనీ ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. – మాదాపూర్, నవంబర్ 3

వృద్ధులు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకుని వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలని మోతీనగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ డాక్టర్ ఎస్‌వి ప్రసాద్ అన్నారు.ఆదివారం మోతీనగర్ కమిటీ హాల్లో ఎస్‌వీ సాయిప్రసాద్ సేవా ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో నేత్ర ఐ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలోఎన్.అంజిరెడ్డి,నాగేశ్వరరావు,సాగర్,కొలప్ప,శ్రీలత, బుల్లెయ్య,సత్యకుమార్,కుటుంబరావు,వెంకటేష్‌గౌడ్,గోపాల్‌రావు, రాజు తదితరులు పాల్గొన్నారు. – అల్లాపూర్,నవంబర్ 3

ఆకట్టుకున్న నృత్యాలు : *వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో వైష్ణవి నాట్య సెంటర్ గురువులు డాక్టర్ వైష్ణవి సాయినాథ్ ఆధ్వర్యంలో వారి శిష్య బృందం ప్రదర్శించిన భరతనాట్య నృత్యాలు ఆద్యాంతం ఆకట్టుకున్నాయి. నృత్యకారులు లలిత ఆనంద్, మీరా, మానస, కాత్య, దేవమని, లాస్య, తపస్య, వకుళ శ్రీఓం, అలీన, అయిజాలు పుష్పాంజలి, అలరిపు, జతిస్వరం, శివతాండవం, కళింగనర్తన, రామ స్తుతి, శివ శక్తి స్తుతి, కృష్ణ స్తుతి, జావళి అంశాలను భరతనాట్య నృత్యరూపకంలో నర్తించిన తీరు ఆద్యాంతం అలరించింది. – కొండాపూర్, నవంబర్ 3*

కరాటే పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

జూబ్లీహిల్స్, నవంబర్ 3: కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఆదివారం నిర్వహించిన 19 వ ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో సహభావన టౌన్‌షిప్(నాగోల్) విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇండివిజువల్ కటా విభాగంలో ఈశ్విక్ బంగారు పతకం, జాన్‌అలివర్ కాంస్య పతకం, ఫైట్ విభాగంలో దైవిక్, ఈశ్విక్ బంగారు పతకం, కార్తీక్ కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సహభావన టౌన్‌షిప్ అధ్యక్షుడు శ్రీనివాస్, కరాటే మాస్టార్ కుమారస్వామి అభినందించారు.

నేడు జోన్ ఆఫీస్‌లో.. ప్రజావాణి

జడ్సీ అపూర్వ్ చౌహాన్

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 3 : కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్సీ అపూర్వ్ చౌహాన్ తెలిపారు. నేడు జోన్ కార్యాలయంతో పాటు ఐదు సర్కిళ్ల కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కొనసాగుతుందని, ఆయా సర్కిళ్ల పరిధిలోని కాలనీలు, బస్తీలలో ప్రజా సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేయాలని కోరారు. అధికారుల దృష్టికి సమస్యలను తీసుకొస్తే... ఆ సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో.. కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 3 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) కింది విధంగా ఉన్నాయి.
టమాట 33, వంకాయ 50, బెండకాయ 40, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 80, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజి 35, ఫ్రెంచ్ బీన్స్ 95, క్యారెట్ 75, కాలీఫ్లవర్ 35, దొండ 40, చిక్కుడు 95, గోరుచిక్కుడు 55, బీట్ రూట్ 50, క్యాప్సికం 75, ఆలుగడ్డ 41, కీరా 17, దోసకాయ 40, సొరకాయ 25, పొట్లకాయ (1) 23, కందగడ్డ 65, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 45, చింతకాయ –, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 38, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 50 నుంచి 60, మునగకాయ(1) 8 నుంచి 10, పచ్చి బఠాని –, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200 గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 160, వెల్లుల్లి 380, చింతపండు 140, కరివేపాకు 70గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

ఎన్‌బీటీ నగర్ బస్తీలో కలుషిత తాగునీటి సరఫరా

బంజారాహిల్స్ ,నవంబర్ 3: బంజారాహిల్స్ రోడ్డు నంబర్.12 లోని ఎన్‌బీటీ నగర్ బస్తీలో కలుషిత తాగునీటితో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభు త్వ పాఠశాల సమీపంలోని కొన్నివీధుల్లో నల్లా నీటిలో డ్రైనేజీ కలువడంతో స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారు. 8 నెలల క్రితం కొత్త పైపులైన్ వేసినా.. జలమండలి సిబ్బంది కొన్ని వీధుల్లోనే క నెక్షన్లు ఇచ్చారు. నల్లాలు వచ్చే సమయం లో అరగంట పాటు కలుషిత నీరు వ స్తోందని, నల్లని, దుర్వాసన వస్తున్న నీ టిని రోడ్లపైకి వృథాగా వదిలిపెట్టాల్సి వ స్తోందని స్థానిక మహిళలు ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. జలమండలి అధికారులు స్పందించి కొత్తలైన్‌కు కనెక్షన్లు ఇప్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.